LIONS INTERNATIONAL
DISTRICT 316 D 2026-2027

Ln. **N.V.V.S.V. Prasad**
DISTRICT GOVERNOR

Ln. **CHENNAREDDY SRINIVASA REDDY**
First Vice District Governor

Ln.Dr. **YERRAMAREDDY GANDHI**
Second Vice District Governor

Lion M. RAVINDRA
District Cabinet Secretary, Cell No: 98485 43002
e-mail: ravindra.tiens@gmail.com

Lion. Er. P. PRABHAKARA RAO
District Cabinet Treasurer, Cell No: 98855 15999
e-mail: rao.p1956@gmail.com

Date: 04-10-2026

District 2nd Cabinet Meeting

on 4th October, 2026 - Sunday at 9-30 a.m. at Annevari Kalyanamandapam, Vijayawada
Report submitted by Dist Cabinet Secretary Ln. M. Ravindra

జిల్లా క్యాబినెట్ మిత్రులకు నమస్కారములు...

లయన్స్ సేవా స్రవంతిలో అనునిత్యము ఎక్కడో ఒకచోట ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా లయనిజాన్ని నిరంతరం ముందుకు తీసుకు వెళుతున్న క్యాబినెట్ మిత్రులందరికీ అభినందనలు ఈ సేవా స్రవంతికి దిశా నిర్దేశం చేస్తూ మనల్ని అందరినీ ముందుకు నడిపిస్తున్న మన జిల్లా గవర్నర్ లయన్ ఎన్ వి వి ఎస్ వి ప్రసాద్ గారికి ధన్యవాదములు.

జిల్లాలోని క్లబ్బులు అన్ని చేస్తున్న సేవా కార్యక్రమాలకు వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. కార్యక్రమాలు చేయటమే కాకుండా ఇంటర్నేషనల్ కి రిపోర్ట్ చేయడంలో కృషి చేస్తున్న క్లబ్ నాయకులకు అభినందనలు. చాలా క్లబ్బులు జిల్లా గవర్నర్ గారి ప్రోగ్రాములను ఎంచుకొని ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఆయా లయన్స్ క్లబ్బులు అందించిన సేవలకు జిల్లా కార్యవర్గం తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.

జులై 19వ తేదీ 2026న జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశం తరువాత జిల్లాలో జరిగిన కార్యక్రమాల గురించి ఈ రిపోర్టు ద్వారా మీకు సమర్పిస్తున్నాను.

ILLI శిక్షణా తరగతులు

జిల్లాలో మొదటిసారిగా జూలై 26వ తేదీ నుంచి 4 విడతలుగా ఇంపాక్ట్ లయన్స్ లీడర్షిప్ ఇనిస్టిట్యూట్ అనే కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టి జిల్లాలోని కనీసం 50 మంది నూతన నాయకులను తయారు చేసి తద్వారా జిల్లాకి వారి క్లబ్బుకు వారి యొక్క సేవలను అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనుభవజ్ఞులైన లయన్స్ ఫ్యాకల్టీలతో అద్భుతంగా నిర్వహించిన జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ కె శ్యాంప్రసాద్ కి జిల్లా తరఫున అభినందన తెలియజేస్తున్నాము.

క్యాబినెట్ ఇనస్టలేషన్.

ఆగస్టు 9వ తేదీన ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ నందు అంగరంగ వైభవంగా నూతన క్యాబినెట్ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారు రాగా, గౌరవనీయులు పెద్దలు మన జిల్లా పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ చిగురుపాటి వరప్రసాద్ గారు ఇనస్టలేషన్ ఆఫీసర్గా విచ్చేసి నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ గౌరవనీయులు లయన్ పర్వతనేని సుభాష్ బాబు గారు, గ్యాట్ ఏరియా లీడర్ లయన్ మూల్పూరి ఉపేంద్ర గారు , మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ ఏ గోపాలరావు గారు. ఇతర మల్టిపుల్ నాయకులు ఇతర జిల్లా గవర్నర్లు వైస్ గవర్నర్లు తదితర నాయకులు హాజరయ్యారు. లయన్స్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా జిల్లా స్థాయిలో ఫ్లాగ్ సెర్మని కార్యక్రమం చేయటం, దాదాపు 200 దేశాల జండాలను ప్రదర్శించే కార్యక్రమం అద్భుతంగా నిర్వహించిన టీమ్ సభ్యులందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాము.

మొదటి కౌన్సిల్ సమావేశం.

ఆగస్టు 27 నుంచి 29 వరకు విశాఖపట్నంలో 316 మల్టిపుల్ కౌన్సిల్ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి మన జిల్లా నుంచి డీజీ టీమ్ తో పాటు గ్యాట్ ఏరియా లీడర్ లయన్ ముల్పూరి ఉపేంద్ర గారు, జి ఎల్ టి ఎండి కోఆర్డినేటర్ పియంసిసి లయన్ దామర్ల శ్రీ శాంతి గారు హాజరయ్యారు. ప్రస్తుతము అన్ని విషయాల్లో మన జిల్లా మల్టీపుల్లోనే మొదటి స్థానంలో ఉందనేది తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

LCIF కు విరాళాలు.

ఈ సంవత్సరం మన జిల్లా గవర్నర్ గారు 55వేల డాలర్లు ఎల్సిఐఎఫ్ కు విరాళంగా ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 53,000 డాలర్లు అందించడం జరిగింది. అలాగే దీనికి LCIF డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ సహకారంతోపాటు జిల్లా నుంచి గవర్నర్ గారు అందించిన 20వేల రూపాయలతో కలిపి మొత్తంగా 40 వేల రూపాయలు అందించడం జరిగింది.

నేపాల్ వరద బాధితుల సహాయానికి విరాళాలు

ఇటీవల నేపాల్లో సంభవించిన భారీ వరదలకు స్పందించి మన జిల్లా నుంచి వివిధ క్లబ్బులు నుంచి 1,54 వేల రూపాయలు LCIF విరాళంగా అందించడం జరిగింది. తక్షణం స్పందించి వివాళం అందించిన లయన్స్ నాయకులందరికి జిల్లా తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఉమెన్స్ సింపోజియం.

సెప్టెంబర్ 20వ తేదీన ఎస్ఎస్ కన్వెన్షన్ లో మన జిల్లా క్యాబినెట్‌లో ఉన్న మహిళా క్యాబినెట్ సభ్యులతో పాటు వివిధ క్లబ్బులలో ఉన్న మహిళలందరి సహకారంతో ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ జిఎల్టి ఎండి కోఆర్డినేటర్ లయన్ దామర్ల శ్రీ శాంతి గారి సహకారంతో ఎంతో అద్భుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దాదాపుగా 800 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనగా. వివిధ రంగాలలో అత్యద్భుతంగా ప్రతిభ చూపించిన వారిని సన్మానించడం, వారితో వారి అనుభవాలు గురించి మాట్లాడించటం ఈ కార్యక్రమం యొక్క ప్రత్యేకత.. ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించిన మహిళా క్యాబినెట్ సభ్యులందరికీ అలాగే జిల్లాలోని మహిళా లయన్స్ సభ్యులందరికీ జిల్లా తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.

సర్వీస్ రిపోర్టింగ్

సెప్టెంబర్ 30వ తేదీ నాటికి మన జిల్లా Mylci లో సర్వీస్ రిపోర్టింగ్ 87% కి రావడం అభినందనీయం. ఇంకా కొన్ని క్లబ్బులు వారు ఎల్ సి ఎఫ్ లు రిపోర్టు చేయడం లేదు వారు కూడా చేసి 90% పైగా మన జిల్లా నుంచి ఈ రిపోర్టింగ్ వచ్చే విధంగా చూడవలసిందిగా అందరికీ మనవి చేస్తున్నాను.

నూతన క్లబ్బులు.

ఈ సంవత్సరం గవర్నర్ గారు 10 నూతన క్లబ్బులను పెట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే నాలుగు క్లబ్బులు గంపలగూడెం డైమండ్స్, రామవరప్పాడు, విజయవాడ అమరావతి, విజయవాడ రాయల్ ఇంపాక్ట్ లనే నూతన క్లబ్బులకు ఇన్స్టాలేషన్ కార్యక్రమాలు చార్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ నాలుగు క్లబ్బులుఅత్యద్భుతంగా సేవా కార్యక్రమాలలో నిమగ్నమై కార్యక్రమాలు చేస్తున్నందుకు వారందరికీ , ఈ క్లబ్బులు రావడానికి సహకరించిన క్లబ్ నాయకులకు జిఈటి కోఆర్డినేటర్ కు జిల్లా తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.

జిల్లా గవర్నర్ మొదటి జోన్ అడ్వైజరీ కమిటీ మీటింగ్

జోన్ చైర్ పర్సన్ అడ్వైజర్ లయన్ ఆర్. శ్రీలక్ష్మీ గారి సహకారంతో జోన్ చైర్ పర్సన్స్ వారి యొక్క మొదటి జిల్లా గవర్నర్ జోన్ అడ్వైజరీ కమిటీ మీటింగులు ఎంతో బ్రహ్మాండంగా నిర్వహించారు.

ఇప్పటికే 15 మంది జోన్ చైర్‌పర్సన్‌లు వారి యొక్క జిల్లా గవర్నర్ మొదటి జోన్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ ను నిర్వహించటం అభినందనీయం.

మెంబర్షిప్

జులై ఒకటో తేదీన 3261మంది సభ్యులు ఉండగా ప్టెంబర్ 30వ తేదీ వరకు 229 మంది నూతన సభ్యులను ఇంటర్నేషనల్ కు రిపోర్టు చేయగా 28 మంది సభ్యులను డ్రాప్ చేయడం జరిగింది అక్టోబర్ 1 నాటికి జిల్లాలోని మొత్తం సభ్యులు 3462 కాగా నెట్ గ్రోతు 201 గా ఉన్నది.

జిల్లా గవర్నర్ అఫీషియల్ విజిట్.

ఇప్పటికే విజయవాడ,విజయవాడ మహానగర్, విజయవాడ ఈస్ట్, విజయవాడ జూబ్లీ క్లబ్బులు వారి యొక్క జిల్లా గవర్నర్ అఫీషియల్ విజిట్ డేట్ ని తీసుకోవడం జరిగింది. మిగతా క్లబ్బులు కూడా మీ క్లబ్బు జిల్లా గవర్నర్ గారి అఫీషియల్ విజిట్ తేదీలను ఖరారు చేసి జిల్లా ఆఫీసుకి తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

జిల్లా డైరెక్టరీ

లయన్స్ జిల్లా డైరెక్టరీ ప్రచురణకు సిద్ధమయింది ఈ క్యాబినెట్ మీటింగ్లో ఈ డైరెక్టరీని మన గవర్నర్ గారు ఆవిష్కరించనున్నారు ప్రింటింగ్ పూర్తి అయిన వెంటనే మీ కాపీలను జిల్లా కార్యాలయం నుంచి తీసుకోవచ్చు ఆ వివరాలు మీకు త్వరలో తెలియచేస్తాను.

జిల్లా గవర్నర్ న్యూస్ లెటర్

ప్రతి మూడు నెలలకు జిల్లా గవర్నర్ న్యూస్ లెటర్ అందించాలని జిల్లా గవర్నర్ గారు నిర్ణయించారు దీనికి సంబంధించి జూలై, ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలలలో జరిగిన కార్యక్రమాలపై అక్టోబర్ లో మీకు జిల్లా గవర్నర్ న్యూస్ లెటరు అందించబడును.

జిల్లా గవర్నర్ గారి ప్రోగ్రాములు

జిల్లా గవర్నర్ గారి ప్రోగ్రాములలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సిమెంట్ బెంచీలు అలాగే ఆర్టిఫిషియల్ లింబ్స్ కి జిల్లానించి ఎంతోమంది సహకరిస్తున్నారు ప్రతి క్లబ్ నుంచి కనీసం 10 సిమెంట్ బెంచీలు ఇవ్వాలని గవర్నర్ గారు పిలుపునివ్వడం జరిగింది దానికి స్పందించి ఇప్పటికే చాలామంది వారి వారి క్లబ్బులు నుంచి సిమెంట్ బెంచీలకు అమౌంట్ పే చేయడం జరిగింది. ఆర్టిఫిషియల్ లింబ్స్ కూడా ప్రతి క్లబ్ నుంచి సహకరిస్తున్న లయన్స్ నాయకులకు క్లబ్బు అధ్యక్ష, కార్యదర్శి మరియు కోశాధికారులకు జిల్లా తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను.

సదా లయనిజం సేవలో...

మీ



(లయన్ యం. రవీంద్ర)

క్యాబినెట్ సెక్రటరి